

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 282 సోమవారం 14- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్












- కాలం మార్పులకు అనుకూలంగా రాజకీయాలు జరగడం లేదు.
- మార్పు జరగాల్సింది రాజకీయాల్లో గాని ప్రజల్లో కాదు.
- ప్రజల ఓట్లను కొల్లగొడుతూ సాంకేతికంగా గెలుస్తున్నారు.
- దేశంలో భావ స్వేచ్ఛ ప్రకటనను బలిచేస్తున్నారు.
- దేవుళ్ల పేరు చెప్పి వేల కోట్లు దోచుకుంటున్నారు.
- బావ స్వేచ్ఛ ప్రకటన అనేది మతమార్పిడి అంటున్న బేవర్స్ గాళ్ళు.
- మహిళలను అత్యంత క్రూరంగా నాశనం చేస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు.
- దేశంలో న్యాయస్థానాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు జరుగుతున్నాయి.
- ప్రజల మీద బలవంతపు చట్టాలను రుద్దుతున్నారు.
- చదువురాని బ్రోకర్ గాళ్లంతా మేధావుల్లా చలామనవుతున్నారు.
- సెక్యులర్ కంట్రీలో చెక్కుచెదరని చట్టాలు ఉన్నాయి.
- న్యాయస్థానాలన్నీ ఉన్నపాటుగా బ్రిటీష్ పాలన కాలానికి తలపిస్తున్నాయి దేశంలో.
- డాక్టర్ బరిగెల శివ.

# రాజ్యాంగ 'రక్షణే' దేశ రక్షణ



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

దేశంలో మత పిచ్చి ముసుగులో మహిళలను మానభంగం చేస్తున్నారని డాక్టర్ బరిగెల శివ క్షేత్రస్థాయిలో ఆరోపించారు.భగవంతులను భక్తి విశ్వాసాలతో నమ్ముతున్నామంటూ మహిళలను అత్యంత హీనంగా చూసే సంస్కృతి కలిగియున్న వ్యక్తులందరూ చెడ్డి బ్యాచ్ కి చెందిన వారేనని హెచ్చరించారు.వరాహం వ్యక్తిత్వం కలిగిన వెధవ ఒకడు భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కల్పిత నాయకుడు అంటూ సంబోధిస్తూ సోషల్ మీడియాలలో ప్రచారాలు చేసుకోవడమే కాకుండా ప్రచురిత పుస్తకాలు నిర్మించి వాటి ప్రచురణ కోసం అప్పుడే అడుక్కునే వ్యాపారాన్ని మొదలెట్టడని దానిని దేశ ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత విధానం పుస్తకాల రూపంలో రాసుకుంటూ కొంతమంది సమూహాల బతుకుతెరువు బాగుపడే విధంగా ఉపయోగపడడం మరోరకమైన చరిత్ర లాంటిది అన్నారు.ప్రపంచ దేశాలన్నీ భారత రాజ్యాంగాన్ని పాటిస్తుంటే భారతదేశం మాత్రం భారత రాజ్యాంగాన్ని విడమరుస్తుందన్నారు. భారతదేశంలో ప్రప్రదమైన మేధావులు సైతం బాబాసాహెబ్ అంబేద్కర్ చదివినన్ని డిగ్రీలు చదవలేకపోయారని అలాంటిది.సరిగ్గా చదువు రాని వ్యక్తులందరూ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవన విధానాన్ని విమర్శించే వాళ్లంతా శునకంలాంటి జీవితాన్ని పాటిస్తున్నట్లుగా ఉందన్నారు.భారత రాజ్యాంగానికి లోబడి నిర్వహించబడుతున్న ఎన్నికల విధానం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి 1947 నుండి 2024 వరకు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నియమాల ప్రకారం దేశ రాజకీయ ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికల్లో గెలుపొందిన రాజకీయ పార్టీలు భారత రాజ్యాంగానికి లోబడి పరిపాలిస్తుండడం కట్టుదిట్టమైన చట్టంలోని అమల్లో భాగంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.అలాంటి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో ప్రధానమైనది, ప్రాథమిక హక్కుగా భావించేది దేశ ప్రజల భావ స్వేచ్ఛ ప్రకటన తోపాటు,మత స్వేచ్ఛ ప్రకటన అంటూ తెలుపుతూనే అవన్నీ నేటి వరకు కొనసాగుతున్నాయని భారతదేశం ఎమర్జెన్సీ కాలమైన 1976లో పార్లమెంటు సభల్లో చట్టం ద్వారా సెక్యులర్ (లౌకిక)దేశంగా చట్ట సవరణ చేయబడి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని మతాల ప్రజలకు సమానమైన భావాలను సమానమైన హక్కులను సమానమైన స్వేచ్ఛను కల్పించి దేశానికి నూతనమైన చట్టాన్ని రూపొందించగా. 1950లో ప్రెసిడెన్షియల్ రూల్ అంటూ మతం మారితే కులం వర్తించదు అంటూ దిక్కుమాలిన ప్రచారాలు చేయడమే కాకుండా మతం ప్రచారాలను ప్రజల మధ్య విద్వేషాలను పెంచే విధంగా న్యాయస్థానాలు రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలను అమలు పరచడంలో రాజకీయ స్వలాభం ఉందని రాజ్యాంగంలోని పలు విధాల చట్టాలు బహిర్గతం చేస్తున్నాయన్నారు.అదే సందర్భంగా 2020లో దేశవ్యాప్తంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు మత స్వేచ్ఛకు విరుద్ధంగా అన్ని రాష్ట్రాలలో చట్ట సవరణ చేసుకొని వాటిని సుప్రీంకోర్టులో కేసు వేయగా వాటిలో ప్రధానమైన అంశం( అన్ ఆర్ ఆంటి "లా" పుల్ కన్వర్జేషన్ ఆఫ్ రిలీజియన్) డబ్ల్యూ పి నెంబర్ 428 ఆధారంగా కేసు వేయడమే కాకుండా మతాలను ప్రసారం చేయడం నేరమంటూ ఆయా రాష్ట్రాల్లో అప్పటికే క్రైస్తవులను ముస్లింలను అంటరాని వాళ్ళుగా పరిగణిస్తూ మత ప్రచారాల పేరు మీద దాడులు హింసలు ప్రాణ నష్టాలు కేసులు కట్టడమే కాకుండా వేలాది మందిని లక్షలాది మందిని అకారణంగా జైల్లోనికి పంపడం జరిగిందన్నారు.ఇదిలా ఉండగా కనీసం హిందూ మతాన్ని హిందూ ధర్మాన్ని పాటిస్తున్న వాళ్లను కూడా అదే కోవాలో చూడడం దేశానికి పట్టిన దరిద్రం అన్నారు.అదే సందర్భంలో బిజెపి రాష్ట్రాలు వేసిన కేసులు అన్నిటిని ఒకే ఒక మేధావి డాక్టర్ ప్రవీణ్ పగడాల ఛాలెంజ్ చేస్తూ ఫ్రీడమ్ ఆఫ్ పీస్, ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్, అనే అంశాలపై కౌంటర్ దాఖలాలు చేసి బిజెపి రాష్ట్రాలే కాకుండా సుప్రీం కోర్టు సైతం బిత్తరపోయే సమాచారాన్ని సేకరించి రాజ్యాంగం కల్పించిన చట్టాలు దేశ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో ఇకిట పూర్వకంగా తెలియజేస్తూ దేశ చట్టాలకు న్యాయస్థాన చట్టాలకు సరితూగే విధంగా సమాచార సేకరణతో కౌంటర్ దాఖలాలు



## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

హైదరాబాద్ జై భీమ్‌న్యూస్:

వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు.వార్తాపత్రిక చందాదైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతున్ని కేసీఆర్ ప్రార్థించారు.

## రాహుల్‌గాంధీ ప్రధానిని చేయడమే తమ లక్ష్యం

హైదరాబాద్ జై భీమ్‌న్యూస్:

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన తర్వాత ఆమె భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి తొలిసారిగా స్పందించారు. వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. పదవి కోసం ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని, కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.ఒక్కసారి సారీ చెబితేచాలని కాంగ్రెస్ నాయకులు సురేఖతో అన్నారని, కానీ పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ, క్షమాపణ మాత్రం చెప్పనని సురేఖకరాఖండిగా చెప్పిందని మురళి ఆనాటి పరిణామాలను వివరిం చారు. పదవులు వచ్చి రేపు పోతాయని, కానీ కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తమ విధేయత కాంగ్రెస్ పార్టీకేనని స్పష్టం చేశారు.రాహుల్‌గాంధీ వల్లే సురేఖకు ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఆయన్ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి ప్రకటిం చారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు తామే టికెట్లిస్తామని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వంటి నేతలు కూడా ఎన్నో పోరాటాలు చేసి పైకి వచ్చారని ఆయన గుర్తుచేశారు. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఈ సందర్భంగా కొండా మురళి భావోద్వేగానికి గురయ్యారు. 'నా శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి, అయి నా ఇంకా బతికే ఉన్నా' అన్నారు. తానూ, సురేఖ ఒకే మాటపై ఉంటామని, అయితే తమ





కుమార్తె రాజకీయ భవిష్యత్తు ఆమె ఇష్టమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని స్పష్టత వచ్చినట్లయింది.

## కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు..!

హైదరాబాద్ జై భీమ్‌న్యూస్:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌కు సైఫాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి నమోదైన కేసులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.రాజకీయ వార్తలు చదవండిఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి మహేందర్‌రెడ్డి, మహేశ్‌పై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో పోలీసుల విచారణకు సహకరించాలని హైకోర్టు సూచించింది.ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా మహేందర్‌రెడ్డి, మహేశ్‌కు నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరై కేసు దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. పండుగ రోజునే విచారణకు రావాలని నోటీసులు జారీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



## లోక్ అదాలత్ ద్వారా 8,288 కేసుల పరిష్కారం

- సైబర్ బాధితులకు రూ.93.30 లక్షల రిఫండ్‌కు కోర్టు ఉత్తర్వులు
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

వరంగల్, 13 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడంతో మొత్తం 8,288 కేసులు పరిష్కారమయ్యాయి. పరిష్కరించిన కేసుల్లో 1,595 ఎఫ్ఐఆర్ కేసులు, 2,171 పెట్టీ కేసులు, 4,522 మోటార్ వెహికల్ చట్టం కేసులు, 134 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించి వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలుపుదల చేసిన రూ.93,30,616 మొత్తాన్ని బాధితులకు అందజేయాలని కోర్టులు ఉత్తర్వులు జారీ చేశాయి. లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం వల్ల ఇరు వర్గాలకు న్యాయం జరగడంతో పాటు సమయం, ఖర్చు ఆదా అవుతుందని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. 'రాజీ మార్గమే రాజమార్గం' అనే సందేశంతో కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అభినందించారు. జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు పోలీస్ కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





- నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షల నిర్వహణపై ఆరా

హన్మకొండ, 13 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఎ), నావల్ అకాడమీ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగిన పరీక్షకు సంబంధించి కేంద్రంలో అధికా రులు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్.. పరీక్షకు ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష కొనసాగించేలా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు.

**రాష్ట్ర పరిశీలకులు సురేష్ బాబుతో కలెక్టర్ భేటీ**

ఇదిలా ఉండగా, హనుమకొండ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షతో పాటు వడ్డేపల్లిలోని పింగళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్షలకు రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన కేకేఎన్ సురేష్ బాబును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హనుమకొండలోని హోటల్ హరిత కాకతీయలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జి ల్లాలోని పరీక్షా కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణ తీరుపై ఇరువురు చర్చించారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా సజావుగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, అదనపు తహసీల్దార్ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాల, మాదిగ ఉపకులాల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ

- ఇందిరాపార్క్ వద్ద ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా..
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హైద్రాబాద్, సెప్టెంబర్ 13 (జై భీమ్ న్యూస్)

మాల, మాదిగ ఉపకులాల హక్కులు, దళితుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం అన్ని ఉపకులాలు ఐక్యంగా పోరాడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. మాల, మాదిగ ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే ఏ చర్యనూ సహించబోమని స్పష్టం చేశారు. దళితుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం మాల, మాదిగ సహా అన్ని దళిత ఉపకులాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో దళితులను అవమానించే విధంగా జరిగిన ఘటనలను ప్రస్తావించిన ఆయన, దళితులు వెళ్లిన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేశారన్న ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి చర్యలు సమాజంలో కుల వివక్షను పెంచేలా ఉన్నాయని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటించాలని అన్నారు. గత పదేళ్ల పాలనలో దళితులకు జరిగిన అవమానాలను ప్రజలు గుర్తించాలని, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే రాజకీయాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దళితులను అవమానించే ఏ చర్యనైనా ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తామని కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాల, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి

- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలి
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 13 (జై భీమ్ న్యూస్)

సోమవారం నిర్వహించనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. పండుగ వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు నివారించాలని కలెక్టర్ సూచించారు. పండుగ వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లాలో రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, సాగు అనుకూలంగా కొనసాగాలని, రైతుల కుటుంబాల్లో సుభిక్షం, ఆనందం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. భక్తి భావంతో, సంప్రదాయాలకు అనుగుణంగా పండుగను నిర్వహిస్తూ సమాజంలో సోదరభావం, ఐక్యతను చాటాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజలు సంబంధిత నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా, సురక్షితంగా వేడుకలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.



# వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అతి భారీ వర్షాల అవకాశం.. ముందస్తు చర్యలు చేపట్టాలి
- టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలు

వరంగల్, 13 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్)

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరంగల్ జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అతి భారీ వర్షాలు, మిగతా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపటాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదివారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. జిల్లాలో వర్షపాతం, లోతట్టు ప్రాంతాల పరిస్థితులు, చెరువులు, వాగులు, కల్వర్టులు, వంతెనల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేసి, అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికి చేరవేయాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. చెరువులు, వాగులు పొంగిపొర్లే ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారులు కూడా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల అనంతరం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమ న్వయంతో పనిచేయాలని డాక్టర్ సత్య శారద సూచించారు. అత్యవసర పరిస్థితులు, వరదలు, రహదారులపై నీటి ప్రవాహం లేదా ఇతర సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 24 గంటల కంట్రోల్ రూమ్:జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ/కంట్రోల్ రూమ్ నంబర్ 9154 252936కు సమాచారం అందించాలని సూచించారు.

# మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



- రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలి
- సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్

హన్మకొండ, 13 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని మురికివాడలు, పేదల కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు, హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో 49వ డివిజన్ పరిధిలోని నాగేంద్రనగర్, వాంబే కాలనీ, ఇందిరమ్మ కాలనీతో పాటు పక్కనే ఉన్న కారల్ మార్క్స్ కాలనీ గుడిసెల ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. వర్షాలు కురిసిన సమయంలో ఆయా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారని, రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాలు వర్షాకాలంలో ఉపాధికి వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయని మంద సంపత్ పేర్కొన్నారు. చిన్నపాటి వర్షానికే కాలనీల్లో రోడ్లు బురదమయంగా మారడంతో పాటు మురుగునీరు నిలిచిపోతుండటంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు వినతులు అందజేసినట్లు తెలిపారు. సమస్యలపై సర్వేలు నిర్వహించడంతో పాటు పత్రికా ప్రకటనలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి అనేక ప్రజా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పేదల కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై అనేక హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. కనీసం ఇప్పటికైనా మురికివాడల అభివృద్ధికి శాస్త్రీయమైన ప్రణాళిక రూపొందించి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని మురికివాడల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, ప్రతి కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని మంద సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు పకిడే రాణి, పొట్లపల్లి రాజు, నకరికంటి సుకర్ణ, తుపాకుల సుధాకర్, ఎండీ రజియా, సుభద్ర, మౌనిక, రజిత భారతి, రమేష్, అంజయ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

– పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**హన్మకొండ, 13 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించాలని కలెక్టర్ కోరారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని సూచించారు. పండుగను భక్తి, ఆనందోత్సాహాలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రజలందరూ వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకాంక్షించారు.

## మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన క్రానియోటమీ చికిత్స



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని మహదేవపుర నియోజకవర్గ హూడీలోని మెడికవర్ ఆసుపత్రిలో, సెరిబ్రల్ అనూరిజం మరియు ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్ (ఎవిఎం)కు చికిత్స పొందిన 38 ఏళ్ల వ్యక్తికి, పుర్రె ఎముకలోని లోపాన్ని సరిచేయడానికి కుడి ఫ్రాంటో–టెంపోరో–పారిటల్(ఎఫ్‌టిపి) క్రానియోటమీ విజయవంతంగా జరిగింది.హాసన్ జిల్లాకు చెందిన ఈ 38 ఏళ్ల పురుష రోగికి గతంలో కుడి ఫ్రాంటల్ (చేతులు, కాళ్లను పట్టుకునే) ఎంసి ఎ (మిడిల్ సెరిబ్రల్ ఆర్టరీ) బైఫర్కేషన్ అనూరిజం మరియు కుడి పారిటల్ ప్రాంతంలో స్పెట్జర్–మార్టిన్ గ్రేడ్ 2 ఎవిఎం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో, కుడి ఎఫ్‌టిపి క్రానియోటమీ ద్వారా ఎంసిఎ బైఫర్కేషన్ అనూరిజంకు క్లిప్పింగ్ చేసి, కుడి పారిటల్ ఎవిఎంను శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా తొలగించారు.ఈ శస్త్రచికిత్సను డాక్టర్ ఆనంద్ వి.కె., సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, స్పైన్ సర్జన్ నాయకత్వంలో నిర్వహించారు. చికిత్సా బృందంలో డాక్టర్ యశ్వంత్ సందీప్, కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఉన్నారు.డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ, ఈ వ్యాధి ఎక్కువగా వంశపారంపర్యంగా వస్తుందని, లక్ష మందిలో కేవలం మూడు నుంచి నాలుగు మందిలో మాత్రమే ఇది కనిపిస్తుందని అన్నారు. సాధారణంగా, దీని ప్రాథమిక లక్షణాలు తలనొప్పి, వినికిడి లోపం, దృష్టిలో మార్పులు, మూర్ఛలు, నీరసం వంటి అనేక రూపాల్లో కనిపిస్తాయి. ఈ రోగికి శస్త్రచికిత్స చేయడానికి సుమారు ఆరు గంటల సమయం పట్టింది మరియు రోగి ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు అని ఆయన తెలిపారు, రోగి సంతోష్ మాట్లాడుతూ, "మొదట నాకు తలనొప్పి వచ్చింది, ఆ తర్వాత నేను చాలా ఇబ్బంది పడ్డాను. నేను చాలా ఆసుపత్రులకు వెళ్ళాను, కానీ ప్రయోజనం లేకపోయింది. తరువాత, మేము మెడికేర్ ఆసుపత్రికి వచ్చినప్పుడు, డాక్టర్ ఆనంద్ మరియు డాక్టర్ యశ్వంత్ మాకు వ్యాధి యొక్క ప్రాథమిక వివరాలను వివరించి, ఆపై శస్త్రచికిత్స చేశారు" అని అన్నారు. శస్త్రచికిత్స జరిగిన కేవలం ఆరు రోజుల తర్వాత తాను ఇంటికి వెళ్ళడం పట్ల ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్స తర్వాత పుర్రె నిర్మాణాన్ని పునర్నిర్మించడంలో క్రానియోటమీ యొక్క ప్రాముఖ్యతను ఈ కేసు మరోసారి తెలియజేసింది. మొత్తంగా, ఈ కేసు ద్వారా మెడికవర్ ఆసుపత్రి వైద్యులు రోగిని బతికించడమే కాకుండా, సమాజంలో ఆశను కూడా నింపారు.

## మట్టి వినాయకుడినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

– పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
– తెలంగాణ రక్షణ సేన సీనియర్ లీడర్ బండారి సుమన్ పటేల్ పిలుపు

**హన్మకొండ, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని తెలంగాణ రక్షణ సేన సీనియర్ లీడర్ బండారి సుమన్ పటేల్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వినా యక చవితిని జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మట్టి విగ్ర హాలను వినియోగించడం ద్వారా నీటి వనరుల కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితమయ్యే ప్రమా దం ఉందన్నారు. అందుకే పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రజలను కోరారు.ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పండుగ ఆనందంతో పాటు ప్రకృతి పరిరక్షణను కూడా బాధ్యతగా భావించాలని బండారి సుమన్ పటేల్ సూచించారు. "మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

# వేగం వద్దు.. ప్రాణం ముద్దు..
# స్లో డ్రైవింగ్‌తోనే వండర్‌ఫుల్ లైఫ్



- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి: డా. మేడపాటి ఇమ్మానుయేల్

**అమరావతి, 13 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వాహనాలను నెమ్మదిగా, అప్రమత్తంగా నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు. "వండర్‌ఫుల్ లైఫ్.. విత్ స్లో డ్రైవింగ్" అనే సందేశంతో ఆయన రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనం నడుపుతున్న సమయంలో అతివేగానికి పాల్పడుతూ ఎవరి ప్రాణాలకు అపాయం కలిగించకూడదని, తన ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగేలా వాహనాన్ని వేగంగా నడపకూడదని ప్రతి వాహనదారుడు ప్రమాణం చేయాలని ఆయన సూచించారు. కొన్ని నిమిషాలు ముందుగా గమ్యస్థానానికి చేరుకోవాలనే తొందరలో వేగంగా ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదం జీవితాంతం కుటుంబాన్ని విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, అందువల్ల సమయానికి ముందుగానే బయలుదేరి నెమ్మదిగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలిపారు. "నా ఇంటివారికి నేను ఎంతో అవసరం.. అందుకే వాహనాన్ని నెమ్మదిగా నడుపుతాను" అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని డా. ఇమ్మానుయేల్ అన్నారు. మన కోసం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలని సూచించారు. వాహనం నడుపుతూ ప్రమాదానికి గురై ఆస్పత్రి పాలయ్యే పరిస్థితులు రాకుండా ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదేవిధంగా మద్యం, మత్తు లేదా ఉద్రేకాన్ని పెంచే ఇతర పదార్థాలను సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల డ్రైవర్‌తో పాటు రోడ్డుపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని తెలిపారు. అందువల్ల వాహనం నడిపే ముందు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నిసార్లు అవగాహన కల్పించినా కొంత మంది హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, ప్రమాద సమయంలో హెల్మెట్ లేకపోవడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. "ఎవరెంత చెప్పినా హెల్మెట్ ధరించని వారు ఉండొచ్చు.. నేను మాత్రం హెల్మెట్ ధరిస్తాను" అనే బాధ్యత ప్రతి వాహనదారుడిలో ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు. ట్రాఫిక్ సిగ్నళ్లను పాటించడం, వేగ పరిమితులను అతిక్రమించకపోవడం, అవసరం లేని ఓవర్‌టేకింగ్‌కు దూరంగా ఉండటం, ఇతర వాహనదారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డుపై మనం చేసే చిన్న తప్పిదం ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని తెలిపారు. అవసరం లేని ప్రతి చిన్న పనికీ వాహనం తీసుకుని రోడ్డుపైకి రావాల్సిన అవసరం లేదని డా. ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు నడకను అలవాటు చేసుకోవాలని, "ఊరికే చిన్న పనికి.. పెద్ద పనికి బండి తీయను.. కాళ్లకు పని అప్పచెప్పుతాను" అనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు. "కాలం కలిసిరాకపోతే ప్రమాదం తప్పదు.. అందుకే మన వంతుగా జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. వాహనం నడుపుతున్న ప్రతి వ్యక్తి తన భద్రతతో పాటు పాదచారులు, ఇతర వాహనదారుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ప్రయాణం ఆలస్యమైనా ఫర్వాలేదు కానీ ప్రాణాలకు ప్రమాదం కలిగేలా వేగంగా ప్రయాణించకూడదని స్పష్టం చేశారు. "ఓన్లీ వన్స్.. లైఫ్ ఈజ్ ఓన్లీ వన్స్" అంటూ జీవిత విలువను గుర్తు చేసిన డా. ఇమ్మానుయేల్, వేగం కోసం విలువైన జీవితాన్ని పణంగా పెట్టవద్దని కోరారు. "ప్రయాణం గమ్యస్థానానికి గాని.. నరకానికి కాదు కదా!" అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకుని తిరిగి కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. చివరగా "అందరూ బాగుండాలి.. ఆహా.. అందులో నేనుండాలి" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అతివేగాన్ని విడిచిపెట్టి స్లో డ్రైవింగ్‌ను అలవాటుగా, సేఫ్ డ్రైవింగ్‌ను బాధ్యతగా మార్చుకుంటేనే ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడగలమని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.



సామాజిక శాస్త్రవేత,కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ .

## మహాదేవపుర పోలీస్ స్టేషన్‌లో కొత్త ఫ్లెక్స్ లైట్ బోర్డు ప్రారంభం

– పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**






బెంగళూరు నగరంలోని మహదేవపుర నియోజకవర్గ వైట్‌ఫీల్డ్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వివిఎస్ఎఫ్. సహకా రంతో మహాదేవపుర పోలీస్ స్టేషన్‌లో ఒక కొత్త ఫ్లెక్స్ లైట్ సైన్‌బోర్డును ఏర్పాటు చేశారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రాంతీయ డైరెక్టర్ సిద్దారెడ్డి, వి.ఎస్.ఎఫ్. వ్యవస్థాపకుడు అధ్యక్షుడు రవి రాజహన్స్, మరియు పోలీస్ ఇన్‌స్పెక్టర్ వసంత కుమార్ సమక్షంలో దీనిని ప్రారంభించారు.అదే సందర్భంగా, వైట్‌ఫీల్డ్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం ఒక ఉచిత సమగ్ర ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్ష, రక్తపోటు, రక్తంలో చక్కెర, ఈసీజీ మరియు డాక్టర్ సంప్రదింపులతో సహా వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన పోలీసు సిబ్బందికి ఉచితంగా కళ్లజోడు కూడా అందించారు. ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా పోలీసు సిబ్బంది లబ్ధి పొందారు.పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అధిక ఒత్తిడి, క్రమరహిత పనివేళలు నిరంతర ప్రజా సేవ ఉంటాయి కాబట్టి, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు చాలా ముఖ్యం. ఇలాంటి శిబిరా లు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, రక్తపోటు, మధుమేహం మరియు గుండె సంబంధిత సమస్యల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి సహాయపడతాయి.మెడికవర్ ఆసుపత్రి ప్రాంతీయ డైరెక్టర్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ "పోలీసు సిబ్బంది సమాజ భద్రత కోసం 24 గంటలూ పనిచేస్తారు. వారి ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల శ్రద్ధ వహించడం మన సామాజిక బాధ్యత. క్రమం తప్పని ఆరోగ్య పరీక్షల ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన చికిత్స అందించవచ్చు. పోలీసు సిబ్బంది కోసం ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించగలిగినందుకు మేము సంతోషంగా ఉన్నాము." అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహదేవపుర పోలీస్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ మాట్లాడుతూ "మన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికవర్ ఆసుపత్రి నిర్వహించిన ఈ ఆరోగ్య పరీక్షా శిబిరం చాలా ఉపయోగ కరంగా ఉంది. విధి నిర్వహణ ఒత్తిడి ఉన్న ప్పటికీ, పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడానికి ఇలాంటి శిబిరాలు ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తాయి." ఈ సామాజిక సేవకు గాను ఆయన మెడికవర్ ఆసుపత్రులకు వీఎస్ఎఫ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

–ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తాం
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్

**హనుమకొండ, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ అన్నారు.సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా 31వ డివిజన్ మహాత్మ జ్యోతి రావు పూలే నగర్‌లోని ఎంఆర్ భవన్, 30వ డివిజన్ అంబేద్కర్ డబుల్ బెడ్‌రూమ్, 49వ డివిజన్ పీఎఫ్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, కోటచెరువు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏచూరి నిరంతరం పోరాడారని అన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో, వామపక్ష శక్తులను ఐక్యం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.రాజ్యసభ సభ్యునిగా పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా నిలిచి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సమర్థవంతంగా ప్రశ్నించారని పేర్కొన్నారు. ఆయన ప్రసంగాలు విషయ పరిజ్ఞానానికి, ప్రజా సమస్యల పట్ల నిబద్ధతకు ప్రతీకగా నిలిచాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏచూరి ప్రబోధించిన లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం మరింత అవసరమని తెలిపారు. ప్రజల ఐక్యతను కాపాడుతూ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.సీతారాం ఏచూరి చూపిన మార్గంలో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, ఆయన ఆశయ సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని మంద సంపత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, జగనాల ఉప్పలయ్య, యజ్ఞం స్రవంతి, సప్పిడి మనోహర్, పకిడే రాణి, పొట్లపల్లి రాజు, నకరకంటి సుకర్ణ, తుపాకుల సుధాకర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సముద్రాల అనిల్ సమ్మయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి కబ్జాపై
# బీఎస్పీ నేత ఫిర్యాదు

**- బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు**

**వరంగల్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

దేశాయిపేట 12వ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 326లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ భూమి కబ్జాకు గురైందని ఆరోపిస్తూ బీఎస్పీ వరంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జన్ను అనిల్‌కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై తాను ఫిర్యాదులు చేయడంతో పొగాకు రామకృష్ణ తనపై కక్ష పెంచుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని అనిల్‌కుమార్ ఆరోపించారు. గతంలో ఆడప మహేష్‌పై పెట్రోల్ పోసి హత్య చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, తనను కూడా చంపుతానంటూ బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. తనకు ఏదైనా ప్రాణహాని జరిగితే అందుకు పొగాకు రామకృష్ణదే బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాల వెనుక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఇలాంటి ఘటనలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు వచ్చిన బెదిరింపులపై వరంగల్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జన్ను అనిల్‌కుమార్ కోరారు.

## పాత్‌ఫైండర్ హై స్కూల్లో ఘనంగా వినాయక చవితి ముందస్తు వేడుకలు




**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

పాత్‌ఫైండర్ హై స్కూల్, ఐనవోలులో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, వినాయకుని ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, మట్టి వినాయక ప్రతిమల వినియోగం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వినాయక చవితి పండుగ యొక్క ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా పండుగలను జరుపుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాత్‌ఫైండర్ హై స్కూల్ డైరెక్టర్ & చైర్మన్ డా. ఎల్.ఎన్. వెంకటేశ్వరరావు విద్యార్థులు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.డి. సుభానుద్దీన్ మాట్లాడుతూ, పండుగల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో వినాయక చవితి ముందస్తు వేడుకలు ఆనందోత్సాహాలతో ముగిశాయి.

## ఎస్సార్ యూనివర్సిటీ
# నిర్మాణంలో విషాదం

**- ఇనుప రాడ్ తలకు గుచ్చుకుని జార్ఖండ్ కార్మికుడు మృతి**

**హసన్‌పర్తి, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన 31 ఏళ్ల కార్మికుడు మృతి చెందాడు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రం లాతేహార్ జిల్లా మురుపు పోస్టు, బాలుగాడి గ్రామానికి చెందిన పప్పు కుమార్ (31) తన సోదరుడు గుడ్డు భయ్యా (38), తోటి మేస్త్రీ ప్రదీప్‌తో కలిసి ఉపాధి కోసం వరంగల్‌కు వచ్చి ఎస్సార్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనుల్లో రాడ్ బెండింగ్ పనులు చేస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో భవనంలోని నాలుగో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు, అలాగే గ్రౌండ్ ఫ్లోర్ నుంచి నాలుగో అంతస్తుకు ఇనుప రాడ్లను తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు నుంచి ఓ ఇనుప రాడ్ కిందకు పడింది. ఈ రాడ్ పప్పు కుమార్ తలకు తీవ్రంగా గుచ్చుకోవడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సెప్టెంబర్ 10న రాత్రి 10:18 గంటల సమయంలో పప్పు కుమార్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటనపై మృతుడి సోదరుడు గుడ్డు భయ్యా సెప్టెంబర్ 12న హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.

## 25 ఏళ్ల ప్రజా చైతన్య ప్రస్థానం..
# ఏపూరి పాటల ప్రవాహం





**- కేయూ సెనేట్ హాల్‌లో పుస్తకావిష్కరణ**

**హనుమకొండ, 12 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్**

ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న 25 ఏళ్ల పాటల ప్రస్థానాన్ని ప్రతిబింబించే "ఏపూరి పాటల ప్రవాహం" పుస్తకాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కేయూ సెనేట్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 ఏళ్ల పాటల ప్రయాణం కేవలం కాలగమన చరిత్ర కాదని, ప్రజా చైతన్యం, సామాజిక స్పృహ, ఉద్యమ స్ఫూర్తితో సాగిన ప్రస్థానమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పాటల ద్వారా వినిపించిన గొప్ప కవిగా సోమన్నను అభివర్ణించారు. ఏపూరి సోమన్న మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం గౌరవించాలని, రూ. 1, 000 కోట్లతో కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు చట్టసభల్లో కళాకారులకు 5 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చైతన్య పరిచేందుకు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తానని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తన పాటతో మరో 30 ఏళ్లు ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ పాట కేవలం వినోదం కాదని.. అది ఆయుధం, సందేశం, ప్రశ్న, మార్పుకు నాంది అని అన్నారు. ప్రజల సమస్యలు, బహుజనుల ఆకాంక్షలు, సామాజిక న్యాయ పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోమన్న పాటలు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కేయూ పాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజ్‌గౌడ్ మాట్లాడుతూ సోమన్న పాటల్లో మట్టి వాసన, ప్రజల జీవన వేదన, బహుజనుల ఆశయం, సామాజిక సమానత్వం కోసం తపన కనిపిస్తాయని అన్నారు. తెలంగాణ సంస్కృతి, యాస, ప్రజల జీవన విధానం ఆయన పాటల్లో సజీవంగా ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంకినేని వెంకట్, బరిగెల బాబు, దార దేవేందర్, జూపాక శివ, మైసన్న సునీల్, విద్యార్థి నాయకులు మనోహర్, మంద నరేష్‌తో పాటు సుమారు వంద మంది కళాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్యే సంక్షేమానికి కీలకం

**- విద్యతో పాటు క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యం.. మాదకద్రవ్యాలకు దూరంగా బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- వైఐపీఎస్ అకడమిక్ బ్లాక్--1 నిర్మాణానికి డీజీపీ సి.వి. ఆనంద్ భూమిపూజ**

**హైద్రాబాద్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**






పోలీసు సిబ్బంది పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం పోలీసు సంక్షేమంలో కీలక భాగమని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ అన్నారు. పిల్లల భవిష్యత్తుపై పోలీసు సిబ్బందికి భరోసా కల్పిస్తే వారు విధులపై మరింత ఏకాగ్రతతో పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఈ మేరకు మంచిరేవులలోని ఆక్టోపస్--గ్రేహౌండ్స్ ప్రాంగణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) అకడమిక్ బ్లాక్--1 నిర్మాణానికి డీజీపీ సి.వి. ఆనంద్ భూమిపూజ చేశారు. 2024 డిసెంబరులో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది పిల్లల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు డీజీపీ తెలిపారు. ఆర్మీ, సైనిక్ స్కూళ్ల తరహాలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో వైఐపీఎస్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గతేడాది ఏప్రిల్‌లో తాత్కాలిక ప్రాంగణంలో 120 మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించగా, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య సుమారు 360కు చేరిందన్నారు. నూతన అకడమిక్ భవనం పూర్తయిన తర్వాత వచ్చే ఏడాది నాటికి విద్యార్థుల సంఖ్య 700 నుంచి 720 వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. వైఐపీఎస్‌లో విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తీర్చిదిద్దడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా విద్య అందించడమే లక్ష్యమన్నారు. క్రికెట్‌తో పాటు రాక్ క్లైంబింగ్, గుర్రపు స్వారీ వంటి సాహస క్రీడల్లోనూ విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది పిల్లలతో పాటు హోంగార్డుల పిల్లలకు కూడా పాఠశాలలో ప్రవేశ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇతర వర్గాల పిల్లలకు సైతం తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాలలో 50 శాతం సీట్లను సాధారణ విద్యార్థులకు కేటాయించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. వైఐపీఎస్ అభివృద్ధికి అకడమిక్ తదితర అంశాలపై పలు సబ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఒకే ప్రాంగణంలో ప్లస్--2 వరకు విద్య అందించే పూర్తిస్థాయి విద్యాసంస్థగా వైఐపీఎస్‌ను తీర్చిదిద్దుతున్నామని, రానున్న రెండు, మూడేళ్లలో అత్యున్నత ప్రమాణాలతో విద్యాసంస్థగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. నిర్మాణ, అభివృద్ధి పనులను సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది వంటివని డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, పిల్లల చదువు, భవిష్యత్తుపై భరోసా కల్పించడం ద్వారా పోలీసు సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, డీజీ (ఆక్టోపస్) అనిల్ కుమార్, సైబరాబాద్ సీపీ రమేష్, ఐజీ (పిడఎల్) గజరావు భూపాల్, ఏఐజీ రమణకుమార్, లీగల్ అండ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ శరత్‌కుమార్, డీసీపీ శ్రీనివాస్, అదనపు ఎస్పీ ఉదయ్‌రెడ్డి, ఏసీపీలు, వివిధ సంస్థల ప్రతినిధులు, వైఐపీఎస్ ప్రిన్సిపాల్ డా. అనితారెడ్డి, జీఎం రాజేష్, పోలీసు అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డికి
# మట్టి వినాయకుడి అందజేత

**హైద్రాబాద్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మట్టి వినాయకుడిని అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రికి మట్టి వినాయకుడిని అందజేశారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుల వినియోగంపై ప్రజల్లో పర్యావరణ అవగాహన కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించాలని ప్రజలకు సూచించారు. మట్టి వినాయకుల వినియోగం ద్వారా నదులు, చెరువులు, ఇతర జల వనరుల్లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. భక్తి, సంప్రదాయాలను కొనసాగిస్తూనే ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించాలని, మట్టి గణపతులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బనికుంట అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాక్సినేషన్ సెషన్ పర్యవేక్షణ



**వరంగల్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి శనివారం యూపీహెచ్‌సీ కీర్తినగర్ పరిధిలోని అబ్బనికుంట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న అవుట్‌రీచ్ ఇమ్యూనైజేషన్ సెషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డ్యూ లిస్ట్ ప్రకారం అర్హత కలిగిన చిన్నారులను ముందుగానే గుర్తించి, వారిని వ్యాక్సినేషన్ కేంద్రాలకు మొబిలైజ్ చేయాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను డీఎంహెచ్ఓ ఆదేశించారు. ప్రతి వ్యాక్సినేషన్ సెషన్‌కు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. టీకాలు వేసిన అనంతరం చిన్నారులను కనీసం 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచిన తర్వాతే తల్లిదండ్రులతో ఇంటికి పంపించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ (నేషనల్ ఇమ్యూనిజషన్ షెడ్యూల్) ప్రకారం సరైన వ్యాక్సిన్, సరైన డోస్, సరైన వయస్సులో నిర్ణీత సమయంలో టీకాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నెలలో నిర్వహించాల్సిన అన్ని ఇమ్యూనైజేషన్ సెషన్లను పూర్తి స్థాయిలో నిర్వహించి, ఒక్క అర్హత కలిగిన చిన్నారి కూడా టీకాలకు దూరం కాకుండా ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డా. బి. రాజా రెడ్డి సూచించారు. "ప్రతి చిన్నారికి సమయానికి పూర్తి టీకాలు అందించడం ద్వారా నివారించగల వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలి" అని డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి తెలిపారు.

## స్వచ్ఛ పాఠశాల
# స్వచ్ఛ భారత్ లక్ష్యం




**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

విద్యార్థినిలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణన్ని కల్పించాలనే లక్ష్యంతో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆర్సీఎఫ్ ఎల్టీడీ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో ఆర్సీఎఫ్ ఎల్టీడీ కంపెనీ సెల్ ఆఫీసర్ అభిజిత్, పాఠశాల ఎస్ వో సునీత, సర్పంచ్ రఘువంశీ, మాజీ ఉప సర్పంచ్ సతీష్, గ్రామస్తులు మహేష్, గణేష్, రమేష్, చంద్రశేఖర్, గణేష్, మనోహర్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు..




# మార్పు తీసుకొద్దాం... రండి!

**- స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు భద్రమైన ప్రపంచం**

**- ప్రతి ఒక్కరూ మార్పులో భాగస్వాములు కావాలి : సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్**

**అమరావతి, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, పచ్చదనం తగ్గిపోవడం, ప్రకృతి వనరుల దుర్వినియోగం, వివిధ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధాలు వంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు. మంచి మార్పు కోసం ఎదురుచూడకుండా ఆ మార్పును మనమే తీసుకు రావాలని, స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆయన అన్నారు. కాలుష్యం చేస్తున్న కేకలను ఆలకించి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇన్నేళ్లుగా పర్యావరణం పట్ల ప్రదర్శించిన నిర్లక్ష్యం ఇక చాలన్నారు. భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛతను బలమైన పునాదిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం, ప్రతి రాష్ట్రం, దేశం పర్యావరణ పరిరక్షణలో ముందుకు వస్తేనే మంచి మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉత్తుత్తి మాటలతో దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని, మార్పు కోసం ప్రతి ఒక్కరూ ఆచరణలోకి దిగాలని అన్నారు. ఊరికే కూర్చొని సమస్యలను చూసి గుండె దిగులు చెందడం కాకుండా ఊరు, వాడను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్యం కోరల నుంచి ప్రజలను, ప్రకృతిని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. మనిషికి ప్రకృతి చేసిన మేలుకు ప్రతిగా ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. వాతావరణ మార్పుల ప్రభావం గురించి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడ చూసినా పచ్చదనం కనిపించేలా పెద్ద ఎత్తున చెట్లు నాటాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) సైతం భవిష్యత్‌లో ఎదురయ్యే అనేక ప్రమాదాలపై హెచ్చరికలు అందిస్తున్న నేపథ్యంలో వాటిని విస్మరించకుండా నేటి పిల్లల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, బాధ్యతను పెంపొందించాలని తెలిపారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా, సురక్షితంగా జీవించాలంటే ప్రకృతి, పర్యావరణాన్ని రక్షించడం తప్పనిసరి అన్నారు. ఇదే సమయంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ మానవాళిలో ఒణుకు పుట్టిస్తున్నాయని, యుద్ధాల కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు లక్షలాది సైనిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని ప్రయత్నాలు జరగాలని, ప్రపంచ శాంతి సదస్సులకు భారత్ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. దేశాలన్నీ సమిష్టిగా మంచి మార్పు కోసం నిలబడితే ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. దెబ్బతిన్న వాతావరణాన్ని బాగుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ, ముందుగా మారాల్సింది మనుషుల ఆలోచనా విధానమేనని డా. ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. మనస్సు నిండా స్పష్టమైన లక్ష్యంతో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, ఆరోగ్యం, ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాతావరణం బాగుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చని వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. ప్రకృతిని కాపాడటం అంటే మనల్ని మనం కాపాడుకోవడమేనని, నేటి తరం చేసే ప్రతి మంచి పని రేపటి తరాలకు భద్రమైన భవిష్యత్‌ను అందిస్తుందని డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు. అందుకే ఇక ఆలస్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచి, తమ వీధి నుంచి, తమ గ్రామం నుంచి స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టాలని, "మార్పు కోసం ఎదురు చూడకుండా.. మార్పు తీసుకురావడానికి మనమంతా కలిసి ముందుకు సాగుదాం" అని ఆయన పిలుపునిచ్చారు.


సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవు





**- హంటర్ రోడ్‌లో కాజీపేట్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**హన్మకొండ, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయించడం, నిబంధనలకు విరుద్ధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను వినియోగించడం వంటి వాటిపై కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సెప్టెంబర్ 11న సాయంత్రం 6 గంటలకు హంటర్ రోడ్‌లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో శబ్ద కాలుష్యంతో వాహనాలు నడుపుతున్న మైనర్ ద్విచక్ర వాహనదారులను పోలీసులు గుర్తించి తనిఖీలు చేపట్టారు. మైనర్లపై మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారు. వీరిలో రెండు ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు ఉన్నట్లు గుర్తించి శబ్ద కాలుష్య కేసులు కూడా నమోదు చేశారు. మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులను పోలీస్ అధికారులు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు ఇకపై వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులను హెచ్చరించారు. పిల్లల భద్రతతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇదిలా ఉండగా గతంలో పట్టుబడిన 9 మంది మైనర్లను కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు ఒక రోజు జువైనల్ హోమ్‌కు పంపినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులకు కూడా జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలను అందించిన తల్లిదండ్రులు, యజమానులను కూడా కోర్టుకు హాజరుపరిచి చట్ట ప్రకారం జరిమానాలు, ఇతర చర్యలు తీసుకునే అవకాశం ఉందని కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండకముందే పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక ప్రచార దినాలను సద్వినియోగం చేసుకోవాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**- ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**

**ములుగు, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సూచించారు. శనివారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపురం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో కృష్ణవేణి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉన్నారా, ఓటర్ల నుంచి దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతో పాటు ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం--6, ఓటరు పేరు తొలగింపునకు ఫారం--7, ఓటరు వివరాల్లో సవరణలు, మార్పులకు ఫారం--8 దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఓటర్ల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి, ఓటర్లకు అవసరమైన సమాచారం, సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో అర్హులైన ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే సంబంధిత దరఖాస్తులను సమర్పించి సవరణలు చేసుకోవాలని ఆర్డీవో కృష్ణవేణి కోరారు. ఈ తనిఖీల్లో ములుగు తహసీల్దార్ ఎన్. విజయభాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సాత్విక్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు

**'భారతదేశంలో ఉన్నత విద్య'పై వల్లాల తిరుపతి పరిశోధనా పత్రం సమర్పణ**

**హైద్రాబాద్, 12 సెప్టెంబర్(జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 10, 11, 12 తేదీల్లో నిర్వహించిన 15వ ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయీస్ జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి ముఖ్య ప్రసంగం చేశారు. సదస్సులో భాగంగా నిర్వహించిన సెమినార్‌లో "భారతదేశంలో ఉన్నత విద్య: జాతీయ విద్యా విధానం--2020, కృత్రిమ మేధస్సు (ఎఐ) నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక అధ్యయనం" అనే అంశంపై ఆయన పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వల్లాల తిరుపతి మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పబ్లిక్ విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉన్నత విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు అవసరమైన మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, బోధన--పరిశోధన అవకాశాలను పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు. మారుతున్న సాంకేతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జాతీయ విద్యా విధానం--2020 ద్వారా ఉన్నత విద్యలో చోటుచేసుకుంటున్న మార్పులు, వాటి అమలు తీరు, విద్యార్థులు -- ఉద్యోగులపై వాటి ప్రభావాన్ని వివరించారు. అదేవిధంగా ప్రస్తుత సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ -- ఎఐ) ఉన్నత విద్యా రంగంలో కీలక పాత్ర పోషించబోతోందని వల్లాల తిరుపతి పేర్కొన్నారు. విద్యా బోధన, పరిశోధన, పరిపాలన, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో ఎఐ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగులు, విద్యావేత్తలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా రంగాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, జాతీయ విద్యా విధానం--2020 అమలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల స్థితిగతులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై తన పరిశోధనా పత్రంలో విశ్లేషణ చేసినట్లు తెలిపారు. వల్లాల తిరుపతి సమర్పించిన పరిశోధనా పత్రం, ఆయన చేసిన ప్రసంగానికి సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయ ఉద్యోగులు, ఉన్నతాధికారులు, విద్యారంగ ప్రతినిధులు విశేషంగా స్పందించారు. ఉన్నత విద్యలో సమకాలీన అంశాలను ప్రస్తావిస్తూ పబ్లిక్ యూనివర్సిటీల బలోపేతం, ఎఐ వినియోగంపై ఆయన చేసిన సూచనలు ప్రశంసనీయమని పలువురు అభినందించారు.








## టీబీ రోగులకు పోషణ కిట్ల పంపిణీ

**హన్మకొండ, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

టీబీ వ్యాధితో బాధపడుతున్న రోగులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు మానసికంగా ధైర్యంగా ఉండాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో టీబీ వ్యాధితో బాధపడుతున్న 10 మంది రోగులకు 10 నిక్షయ్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఇన్‌చార్జ్ క్షయ నివారణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి రోగులకు పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లం అప్పయ్య మాట్లాడుతూ.. టీబీ రోగులకు చికిత్సతో పాటు పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవాలని కోరారు. టీబీ నిర్మూలనలో 'నిక్షయ్ మిత్ర' కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చికిత్స పొందుతున్న రోగులకు పోషకాహార సహకారం అందించడం ద్వారా సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించేందుకు మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. "టీబీ అంతం మనందరి పంతం కావాలి" అని పిలుపునిచ్చారు. డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. టీబీ వ్యాధిపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మాధవ రెడ్డి, టీబీ కోఆర్డినేటర్లు కిరణ్, నగేష్, సూపర్‌వైజర్ విజయ్‌తో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 56 శాతం బీసీలకు రాజకీయ న్యాయం ఎక్కడ?




**- జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పించాలి**
**- బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్**

**హైదరాబాద్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం, అధికార భాగస్వామ్యం ఎందుకు దక్కడం లేదని బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన బీసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల సమావేశాలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్త ంగా రాజకీయ చైతన్యాన్ని పెంచేలా ఉండాలని అన్నారు. వివి ధ కుల సంఘాలు, రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు తమ పరిధులను దాటి ఒకే వేదికపైకి వచ్చి హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్లు, జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్ లు, మార్కెట్ కమిటీలు తదితర పదవుల్లో బీసీల జనాభాకు అనుగుణంగా తగిన ప్రాతినిధ్యం ఉండాలని జానయ్య యాదవ్ అన్నారు. బీసీ సమాజం తన రాజకీయ డిమాండ్లు, అజెండాను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను మాత్రమే నమ్మకుండా బీసీల రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ అవసరాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. తమ ఓటు విలువను గుర్తించి రాజకీయంగా చైతన్యవంతం కావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. 2028 ఎన్నికలను బీసీల రాజకీయ భవిష్యత్తుకు కీలక అవకాశంగా చూడాలని, స్థానిక సంస్థలను రాజకీయ సాధికారతకు పునాదిగా మలచుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక త, కృత్రిమ మేధస్సు ద్వారా బీసీ రాజకీయ చైతన్యాన్ని మా రుమూల ప్రాంతాల వరకు తీసుకెళ్లే అవకాశం ఉందన్నా రు. "56 శాతం జనాభాకు తగిన రాజకీయ వాటా, ప్రాతిని ధ్యం, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కావాలి. కులాల వారీగా చైతన్యం పెంచుకుని, బీసీలుగా ఐక్యమై రాజకీయంగా సంఘటిత పోరాటం చేయాలి" అని వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ నాయకులు నీరజ గౌడ్, వాసు కె. యాదవ్, బొంగు ప్రసాద్ గౌడ్, మేకల కృష్ణ యాదవ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి





**- పేషెంట్లకు మానవీయ కోణంలో వైద్య సేవలు అందించాలి :**
**డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**

**హన్మకొండ, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టంలోని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, వైద్య సేవల కోసం వచ్చే పేషెంట్లకు మానవీయ కోణంలో సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. హనుమకొండ జిల్లాలోని రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటళ్లను డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్, జిల్లా మేనేజర్ విక్రమ్, మున్సిపల్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, విధులు నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ వైద్యుల వివరాలు, వివిధ వైద్య సేవలకు వసూలు చేస్తున్న ఫీజుల ధరల పట్టికను అధికారులు పరిశీలించారు. అలాగే ఆసుపత్రులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ అనుమతులు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను తనిఖీ చేశారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్‌తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు, పథకాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అధికారులు పరిశీలించారు. ఆయా పథకాలలో పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని, పేషెంట్లను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయరాదని ఆసుపత్రి యాజమాన్యాలకు సూచించారు. డీఎంహెచ్ఓ కార్యాలయానికి సమర్పించాల్సిన వివిధ రకాల నివేదికలను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల పట్టికను పేషెంట్లు, వారి సహాయకులకు స్పష్టంగా కనిపించే విధంగా తగినంత పరిమాణంలో ప్రముఖంగా ప్రదర్శించకపోవడంతో పాటు మరికొన్ని లోపాలను అధికారులు గుర్తించారు. గుర్తించిన లోపాలకు సంబంధించి రెండు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం కన్సల్టేషన్ ఫీజులు, వివిధ వైద్య సేవలకు సంబంధించిన చార్జీల వివరాలతో కూడిన ధరల పట్టికను ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల వివరాలను కూడా పేషెంట్లకు స్పష్టంగా కనిపించే విధంగా ఉంచాలని సూచించారు. పేషెంట్లు, వారి సహాయకులు క్లినిక్‌లు లేదా ఆసుపత్రులకు వెళ్లినప్పుడు అక్కడ ప్రదర్శించే వైద్యుల వివరాలు, కన్సల్టేషన్ ఫీజులు, ఇతర వైద్య సేవలకు సంబంధించిన ధరల పట్టికను పరిశీలించాలని డీఎంహెచ్ఓ సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### జవహర్ నవోదయలో 9, 11వ తరగతుల్లో

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**- సెప్టెంబర్ 30లోగా ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ.. ఏప్రిల్ 10, 2027న ఎంపిక పరీక్ష**

**వరంగల్, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027-28 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 9వ, 11వ తరగతుల సీట్లను భర్తీ చేసేందుకు లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్--2027 (జె.ఎన్.వి ఎల్.ఈ.ఎస్.టి-2027) నిర్వహించనున్నట్లు పీఎం శ్రీ పాఠశాల--జవహర్ నవోదయ విద్యాలయం, మామునూర్, వరంగల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి. రమేష్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు సెప్టెంబర్ 30, 2026లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయాలు పూర్తిగా ఉచిత విద్యను అందించే సహవిద్యా, నివాస పాఠశాలలుగా పనిచేస్తున్నాయని, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్ఈ అనుబంధంతో ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యప్రణాళిక ఆధారంగా ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి విద్యాలయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 9వ తరగతి ప్రవేశానికి 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు కాగా, వారి జన్మతేది 01-05-2012 నుంచి 31-07-2014 మధ్య ఉండాలి. అలాగే ప్రవేశం కోరుతున్న జవహర్ నవోదయ విద్యాలయం ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదివి విద్యా సంవత్సరం పూర్తి చేసి ఉండాలి. 11వ తరగతి ప్రవేశానికి 2026--27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. వారి జన్మతేది 01-06-2010 నుంచి 31-07-2012 మధ్య ఉండాలి. సంబంధిత జవహర్ నవోదయ విద్యాలయం ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి చదివి విద్యా సంవత్సరం పూర్తి చేయాల్సి ఉంటుంది. 9వ, 11వ తరగతుల ప్రవేశాల కోసం ఎంపిక పరీక్షను 10-04-2027న నిర్వహించనున్నారు. సీట్ల కేటాయింపులో 75 శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, 25 శాతం పట్టణ ప్రాంత విద్యార్థులకు కేటాయిస్తారు. విద్యార్థి తన చదువులో ఏదైనా భాగాన్ని పట్టణ ప్రాంతంలో చదివినట్లయితే అర్బన్ అభ్యర్థిగా పరిగణిస్తారు. పాఠశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉంటే గ్రామీణ ప్రాంతంగా, మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ పరిధిలో ఉంటే పట్టణ ప్రాంతంగా పరిగణిస్తారు. అదనంగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, బాలికలకు భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి. మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడమే లక్ష్యంగా నవోదయ విద్యాలయ సమితి ఈ లేటరల్ ఎంట్రీ ప్రవేశాలను నిర్వహిస్తోంది. అర్హత కలిగిన విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న 9వ, 11వ తరగతుల ప్రత్యేక ఆన్‌లైన్ దరఖాస్తు లింకుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి. రమేష్ కోరారు.

# దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

**హైదరాబాద్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించిన తర్వాతే జనగణన చేపట్టాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణన చేస్తామని గతంలో హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని ఆరోపించారు. బీసీ కులగణన అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. న్యూఢిల్లీలోని జవహర్ భవన్‌లో నిర్వహించిన ఓబీసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయంగా నిర్వహించాలంటే ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలంటే కులగణన కీలకమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీ కులాలకు కూడా ప్రత్యేక కోడ్‌లు కేటాయించాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఒకే కులాన్ని వేర్వేరు పేర్లతో పిలుస్తున్న పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని సమగ్ర జాబితా రూపొందించాలన్నారు. ధోబి--రజక, నాయీ బ్రాహ్మణ--మంగలి, గౌడ్--ఈడిగ, శ్రీశైన--నాడార్, ముదిరాజ్, ఫిషర్‌మెన్ తదితర కులాలకు రాష్ట్రాల వారీగా వేర్వేరు పేర్లు ఉన్నాయని తెలిపారు. కేవలం కులం పేరును అడిగి నమోదు చేస్తే స్పెల్లింగ్, ఉచ్చారణలోని చిన్నపాటి తేడాల కారణంగా ఒకే కులానికి చెందినవారు వేర్వేరు కులాలుగా నమోదయ్యే ప్రమాదం ఉందన్నారు. 2011లో కులగణన నిర్వహించిన సమయంలో కులాల పేర్లను శాస్త్రీయంగా వర్గీకరించకపోవడంతో లక్షలాది కులాలు ఉన్నట్లు నమోదు చేసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో 1931లో కులగణన నిర్వహించినప్పుడు సుమారు 4,300 కులాలు నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. సరైన కుల జాబితా, కోడ్ వ్యవస్థ లేకుండా కులగణన నిర్వహిస్తే మళ్లీ అనేక రకాల పేర్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల జాబితాలను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా ఓబీసీ కులాల సమగ్ర జాబితాను రూపొందించాలని కోరారు. ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ ఇవ్వాలని, అప్పుడే వృత్తి ఆధారిత కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. లేకపోతే బీసీ కులగణన పేరుతో మోసం చేసినట్లవుతుందని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రకటించిన "జిత్నీ ఆబాదీ ఉత్నా హిస్సా" నినాదం అమలు కావాలంటే ముందుగా దేశంలో బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా లెక్కించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు గట్టిగా ప్రశ్నించాలని, జంతర్ మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు మద్దతుగా నిలవాలని డిమాండ్ చేశారు. బీజేపీతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు కూడా బీసీ కులగణన విషయంలో బాధ్యత ఉందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు న్యాయం జరగాలన్నా బీసీ జనాభా, వారి ప్రాతినిధ్యం స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా బీసీ నాయకులు, మేధావులు, సామాజిక సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు కాస్ట్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లక్షలాది మందితో ఆందోళనలు నిర్వహించి, ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి బీసీ కులగణనలో శాస్త్రీయ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తామని చెప్పారు. ఒకే కులం ఒక రాష్ట్రంలో ఓసీగా, మరో రాష్ట్రంలో బీసీగా, ఇంకో రాష్ట్రంలో ఎస్సీ లేదా ఎస్టీగా ఉండే పరిస్థితులు ఉన్నాయని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న వర్గీకరణను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా కులాల సమగ్ర జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జనగణనలో ప్రత్యేకంగా బీసీ కాలమ్ ఏర్పాటు చేసి, శాస్త్రీయమైన కోడ్ వ్యవస్థను అమలు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. దేశవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేసి కార్యాచరణ చేపట్టి, బీసీ కులగణన కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.



## ఏఐయూఈసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఖదీర్ ఖాన్

- ఘనంగా సన్మానించిన కాకతీయ యూనివర్సిటీ ఎన్జీవో నేతలు

**హైదరాబాద్,12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న 'భారతదేశంలో ఉన్నత విద్య' జాతీయ సదస్సు సందర్భంగా అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్జీవో అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ ఖాన్‌ను కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్జీవో నేతలు ఘనంగా సన్మానించారు.కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్జీవో అధ్యక్షుడు బూర నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ యూనస్, ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి, కోశాధికారి తాటి దామోదర్, కార్యదర్శులు సతీష్‌బాబు, ప్రభాకర్, కృష్ణవేణి తదితరులు ఖదీర్ ఖాన్‌ను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నుంచి అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గంలో ఖదీర్ ఖాన్‌కు కీలక బాధ్యతలు అప్పగించడం రాష్ట్ర విశ్వవిద్యాలయ ఉద్యోగులకు గర్వకారణమన్నారు. ఆయన నియామకానికి సహకరించిన జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కేయూ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్
## పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడిగా డాక్టర్ వి. రాము

**కేయూ క్యాంపస్, 12 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడిగా కొత్తగూడెం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ వి. రాము నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో డాక్టర్ వి. రాము మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ కే. సుమలత నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. డాక్టర్ వి. రాము నియామకం పట్ల పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మంచి నీటిని అందించడంలో చంద్రబాబు విఫలం



**అమరాతి, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

విశాఖపట్నంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, ప్రజలకు మంచినీరు అందించడంలో చంద్రబాబు విఫలమయ్యారని వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. ఆదివారం విశాఖ నగర వైసీపీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీరు బదులు మందు మాత్రం అందిస్తున్నారని దుయ్యబట్టారు.విశాఖలో మూడురోజులకు ఒకసారి మంచినీటిని ఇస్తున్నారని మండిపడ్డారు. మంచి నీరు ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత.. పోతే ఎంత? అంటూ విమర్శించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ అని విమర్శించారు.విశాఖలో విచ్చలవిడిగా భూములు అమ్ముకుంటున్నారని, పేర్కొన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమాన్ని గాలి కొదిలేశారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్తల ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# TNGO అనుబంధ సంఘం

- "ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ ఫోరం" హనుమకొండ జిల్లా కమిటీలో ఇద్దరు ముదిరాజ్‌లు "జట్టబోయిన నవీన్ ముదిరాజ్, గోనెల విజేందర్ ముదిరాజ్‌లకు ముఖ్య పదవుల్లో స్థానం.
- అభినదనలు తెలిపిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్

**హన్మకొండ,12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

TNGO అనుబంధ సంఘం – ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా జెట్టబోయిన నవీన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గోనెల విజేందర్‌లు ఎన్నికయ్యారు. సందర్భంగా ఈ కమిటీ ముఖ్య స్థానాల్లో ఇద్దరు ముదిరాజులకు స్థానం లభించడంతో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) హనుమకొండ జిల్లా కమిటీ తరుపున ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, హాజరై అభినందించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... కీలకమైన TNGO అనుబంధ సంఘములో ఇద్దరు ముదిరాజులకు చోటు లభించడం,ఈ ఎన్నికకు TNGO హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి సోమన్న, మెపా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి సాంబయ్య ల సహకారాన్ని అభినందిస్తూ.జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన జట్టబోయిన నవీన్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన గోనెల విజేందర్ లకు శుభాకాంక్షలు తెలియజేసి,ముదిరాజులు ఏ సంఘంలో ఉన్న, ఏ సంస్థలో ఉన్న ఏ పదవుల్లో ఉన్న మీ మీ స్థానాల్లో ఇంకా ఉన్నతంగా ఎదిగి జాతికి సేవ చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నవీన్,విజేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ... ఇంటర్నెట్ ఎడ్యుకేషన్ సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై నిరంతరం పోరాడుతామని, ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో TNGO హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,ఉపాధ్యక్షులు బైరి సోమన్న, మెపా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మట్టపల్లి సాంబయ్య,చీకటి శ్రీనివాస్, రాజేష్ కన్నా,ఏం శివ, బి రవి శంకర్,ఎం.ప్రభాకర్, బుస్స రవి శంకర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.







# రాజ్యాంగ 'రక్షణే' దేశ రక్షణ

మొదటిపేజీ తరువాయి

చేసి దేశ ప్రజలనే కాకుండా ప్రపంచంలోనే మేధావులు అందరిని ఆశ్చర్యపరిచారని గుర్తు చేశారు.17 ఏప్రిల్ 2024న సుప్రీంకోర్టు ద్వారా ఫైనల్ ఉత్తర్వులు వెలు వడాల్సి ఉండగా 24 మార్చ్ 2024 దైవజ నులు డాక్టర్ ప్రవీణ్ పగడాలను కిరాతకం గా హతమార్చడమే కాకుండా సుప్రీంకోర్టు లో వేయబడిన కేసును గెలవనివ్వకుండా నిలువరించి న్యాయస్థానంతో పాటు దేశ ప్రజలను మోసం చేశారని ప్రస్తుతం దేశం లో మత పిచ్చిలో ఉన్న వ్యక్తులందరూ మత ప్రచారం చేయడం తప్పంటూ వాళ్లే మతాన్ని ప్రచారం చేసే క్రమంలో మహిళలను మాన భంగాలు చేయడమే కాకుండా మైనర్ బాలి కలను అత్యాచారాలు చేస్తూ జీవిత ఖైదు జైలు శిక్షలను అనుభవిస్తున్నప్పటికిని పరేల్స్ మీద బయటకు వస్తూ సన్మానాలు, ర్యాలీలు, నిర్వహింప చేసుకుంటూ దేశానికి గొప్ప ఘనకార్యం చేశామని మతం ముసుగులోని వ్యక్తిత్వం ఎట్లుంటుందో దేశ ప్రజలకు తెలియజేస్తున్నరన్నారు,

ముఖ్యంగా దేశవ్యాప్తంగా విద్యాసంస్థలలో విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఆర్ఎస్ఎ స్ చెడ్డీ బ్యాచ్కి చెందిన అధ్యాపకులు ఆచా ర్యులు ఏ ఒక్కడు వాళ్ళ వ్యక్తిగత స్వభావాన్ని కాపాడుకోలేకపోతున్నారని ప్రతి ఒక్కడు మహిళలను మోసం చేయడం, మహిళలను వాడుకోవడం, మహిళల పట్ల అసభ్యకరం గాను, దురుచుగాను, అవమానకరంగాను ప్రవర్తించడం చివరకు కేసులపాలై జైళ్లకు వెళ్లొచ్చినప్పటికిని ఉద్యోగాల్లో కొనసాగుతూ మతం ప్రచారం అంటూ సోషల్ మీడియా గ్రూపులను వాడుకొని సమాజాన్ని ప్రజలను విద్యాసంస్థలను విద్యార్థి మేధావులను తీవ్రస్థాయిలో తప్పుతో పట్టిస్తున్నారని అలాంటి బ్రోకర్ వెధవలను ఎంత శిక్షించిన తప్పు లేదన్నారు.స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రముఖులతో సన్నిహితంగా ఉన్న సంస్థలు నేడు దేశాన్ని పాలిస్తున్నాయని గుర్తు చేశారు.బావ స్వేచ్ఛ ప్రకటన అనే సందర్భాలను గుర్తు చేస్తూ భారతదేశ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అమెరికా దేశానికి పర్యటనకు వెళ్ళినప్పుడు అమెరికా దేశం ఏ మాత్రం ఆటంకాలు సృష్టించలేదని పైగా తనకు భద్రత వలయాన్ని పెంచడమే కాకుండా అక్కడ నిర్వహించబడిన సమావేశాల్లో స్వేచ్ఛగా మాట్లాడుకునే హక్కును కల్పించిందని అలాంటి స్వేచ్ఛ అలాంటి పరిపాలన భారతదేశానికి అవసరమన్నారు.దేశం మొత్తం రెండే టాగులేషన్స్ మీద నడుస్తుందని ఒకటి మతపిచ్చి,రెండోది అవినీతి దోపిడీ అంటూ వీటికి అనుకూలంగా దేశ ఎన్నికల సంస్థ,దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు పూర్తిగా మద్దతును తెలుపుతుండడం వల్ల భారత రాజ్యాంగ విలువలు సమూలంగా వీగిపోయే ఆస్కారం ఉందని హెచ్చరించారు.

**మతం మనిషి నాశనాన్ని కోరుకుంటుంది.**
**కులం మనిషి మానవత్వాన్ని కుళ్ళ పట్టిస్తుంది.**
**140 కోట్ల జనాభాకు దేశంలో సర్వహక్కులు ఉన్నాయి.**

మత స్వేచ్ఛ ప్రకటనకు,బావ స్వేచ్ఛ ప్రకటనకు భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 ఆర్టికల్ 15 ఆర్టికల్ 14 ఈ విధంగా వివరిస్తూ పోతుండగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో దేశ ప్రజలకు ఏ మతాన్నైనా స్వేచ్ఛగా స్వీకరించే హక్కు ఏ మతాన్నైనా స్వేచ్ఛగా ప్రకటించుకునే హక్కు ఏ మతాన్నైనా స్వేచ్ఛగా బోధించుకునే హక్కులు ఉన్నప్పుడు.దేశంలో ఒకే మతం ఉండాలి మిగతా మతస్తులు ఇతర దేశస్థులంటూ ఇతర దేశస్తుల మతాలు అంటూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న ఆర్ఎస్ఎస్ వ్యవస్థ దేశంలో అంతరించబడితే తప్ప దేశానికి రక్షణ లభించదని గుర్తు చేశారు.దేశ ప్రభుత్వ మైన,భారత ఎన్నికల విధానమైన, భారత అత్యున్నత న్యాయస్థానమైన,భారత రాజ్యాంగానికి లోబడి మాత్రమే పనిచేయా ల్సి ఉంటుందని భారత రాజ్యాంగ చట్టాలను ఉల్లంగిస్తూ దేశ ప్రజలను తప్పుతూ పట్టించద్దని గుర్తు చేశారు.భారత రాజ్యాంగంలోని హక్కులను దేశ ప్రజలందరూ సగౌరవంగా అనుభవించుకునే సమానత్వాలు కలవని వాటిని మధ్యస్థంగా తప్పుదారి పట్టిస్తూ దేశ ప్రజలపై విరుద్ధమైన ఆంక్షలు రుద్దకూడదు అన్నారు.ప్రపంచంలో 120 దేశాలకు పైన క్రైస్తవ పవిత్ర బైబిల్ గ్రంధాన్ని అనుసరిస్తు న్నారని ప్రపంచంలో 90 శాతం జనాభా బైబిల్ గ్రంధాన్ని పాటిస్తూ చదువుతున్నారని అదేవిధంగా దేశంలో 2023 నుండి నేటి వరకు మణిపూర్ ప్రాంతాన్ని మొదలుకొని కొన్ని బిజెపి ప్రాంత పాలిత రాష్ట్రాల్లో క్రైస్తవాన్ని ముస్లిం కులాలను తీవ్రంగా అణిచివేస్తుండడమే కాకుండా దేశంలో ఎప్పుడూ లేని విధంగా అరాచకాలను సృష్టిస్తున్నారని అవన్నీ రాజ్యాంగ విరుద్ధమని తెలిసినప్పటి కిని ప్రభుత్వాలు చట్టాలు న్యాయస్థానాలు వాటికి సానుకూలంగా ఉంటూ క్లిష్టమైన సమస్యలు క్రూరమైన కష్టాలు అనుభవిస్తున్న ప్రజల తరపున సహకారంగా ఉండేది పోయి దేశంలో మతం ముసుగులో జరుగుతున్న దాడులను అన్నిటిని ప్రేరేపి స్తున్న సంస్థలకు రాజకీయ పార్టీలకు సహకారంగా నిలుస్తున్నారని దాని మూలంగానే దేశం నాశనం అవుతుందన్నారు. ఆర్థికంగాను పరిపాలన పరంగాను వ్యాపారంగపరంగాను ప్రభుత్వ సంస్థల నిర్వీర్యం పరంగాను ప్రభుత్వ విద్యాసంస్థలను సర్వనాశనం చేసే విధంగా కుట్రలు పన్నుతున్న సందర్భాలలో దేశ పాలనలో విధానాలపరంగాను,దేశంలో విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం ఇలా ప్రతి ప్రధానమైనటు వంటి అంశాలన్నీ నిర్మూలించబడుతున్నాయ ని ఇవన్నీ భారత రాజ్యాంగంలోని చట్టపర మైన విలువలకు విరుద్ధమని తెలిసినప్పటికీ ని దేశపాలకులు వాటినే పాటిస్తూ దేశాన్ని నాశనం చేస్తూ దేశ గొప్పతనాన్ని వాళ్ళ భక్తి పరవశమైన వ్యక్తులచే ప్రచారాలు చేయిం చుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించా రు.దేశం రక్షించబడాలంటే భారత రాజ్యా ంగం కలకాలం రక్షించబడాలని పిలుపుని చ్చారు.దేశ ప్రజల స్వేచ్ఛను, సమానత్వాన్ని,హక్కులను చట్టాలను సర్వనాశనం చేస్తున్న దేశపాలకులను తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

# కూటమి సర్కారుపై వైఎస్ జగన్ మళ్లీ ఫైర్

**అమరాతి, 12 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కామ్ జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా..? అని ముఖ్యమంత్రి చంద్రబాబును జగన్ నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులు వచ్చాయి. ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు.విమర్శలు వెల్లువెత్తిన తర్వాత ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే.. డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ 77 మార్కులు ఎస్జీటీ పోస్టుకు అవసరమైన పేపర్–కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్–××–దీ వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు.



2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగల రా..? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా..? అని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

# ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం వేగంగా పెరుగుతోంది. వైద్య చిత్రాలను విశ్లేషించడం నుంచి రోగ నిర్ధారణకు సహాయం చేయడం వరకు అనేక పనులను వేగంగా పూర్తి చేయగల సామర్థ్యం ఏఐకి ఉంది. అయితే ఏఐ సాధనాలు అందిస్తున్న ప్రయోజనాల వెనుక కొన్ని పరిమితులు, అదనపు ఖర్చులు, చట్టపరమైన బాధ్యతలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఒక పరీక్షలో తప్పుగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులను అనుమానితులుగా గుర్తించడం, ఏఐ ఫలితాలను వైద్యులు తప్పనిసరిగా పరిశీలించాల్సి రావడం, వ్యవస్థను కొనసాగించేందుకు అయ్యే ఖర్చు వంటి అంశాలు రోగులకు, వైద్యులకు కొత్త సవాళ్లుగా మారుతున్నాయి. రేడియేషన్ చికిత్సకు ముందు నిర్వహించే సీటీ స్కాన్‌లో చికిత్స అందించాల్సిన కణజాలం, రక్షించాల్సిన అవయవాలను వైద్యులు ఒక్కో చిత్రాన్ని పరిశీలిస్తూ గుర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను ఆటోమేటిక్‌గా చేయడానికి ఏఐ ఆధారిత చిత్ర విశ్లేషణ సాధనాలను రూపొందించారు. అయితే వాస్తవ వైద్య పరిస్థితుల్లో అనేక ఏఐ సాధనాలు ప్రచారంలో చెప్పినంత స్థాయిలో పనిచేయడం లేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. చిత్రాన్ని చదవడంలో ఏఐ సహాయపడినా, రోగి మొత్తం పరిస్థితిని అర్థం చేసుకుని చికిత్స నిర్ణయం తీసుకోవడం మాత్రం అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. కోర్సులు నేర్చుకోండిఏఐ సాధనాల విషయంలో ఎక్కువగా ప్రచారం పొందుతున్న అంశాల్లో ఒకటి వాటి కచ్చితత్వం. సాధారణంగా రేడియాలజిస్టులు స్కాన్‌లోని గాయాలను గుర్తించగలుగుతారు. అయితే శిక్షణ పొందిన వైద్య నిపుణుల సంఖ్య తక్కువగా ఉన్న చోట్ల వారికి సహాయపడేందుకు ఏఐ ఉపయోగపడుతుందన్న ఆలోచనతో ఇలాంటి సాధనాలు అభివృద్ధి చెందాయి. 2021లో క్షయ వ్యాధి నిర్ధారణ కోసం ఛాతీ ఎక్స్‌రేలను పరిశీలించి అనుమానాస్పద చిత్రాలను గుర్తించే కంప్యూటర్ ఆధారిత సాంకేతికతను ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సిఫార్సు చేసింది. అయితే ఒక పరీక్ష ఎంతమందిని గుర్తిస్తుందన్నదే కాకుండా, ఆరోగ్యంగా ఉన్న వారిని అనవసరంగా అనుమానితులుగా గుర్తించకుండా ఉండడం కూడా ఎంతో ముఖ్యం. లిమాలోని ఒక ఆసుపత్రిలో విస్తృతంగా ఉపయోగించే ఛాతీ ఎక్స్‌రే ఏఐ సాధనంపై జరిగిన అధ్యయనంలో సున్నితత్వం 0.91గా ఉండగా, ప్రత్యేకత 0.32గా నమోదైంది. అంటే క్షయవ్యాధి ఉన్న 10 మందిలో సుమారు 9 మందిని గుర్తించినప్పటికీ, వ్యాధి లేని వారిలో దాదాపు మూడింట రెండొంతుల మందిని కూడా అనుమానితులుగా గుర్తించే పరిస్థితి ఏర్పడింది. అలాంటి వ్యక్తులకు మళ్లీ ఎక్స్‌రే, కఫ పరీక్ష వంటి అదనపు పరీక్షలు అవసరమవుతాయి. భారత్ వంటి దేశాల్లో దీనివల్ల ఒక రోజు కూలి కోల్పోవడం వంటి అదనపు భారాలు కూడా పడతాయి. అయితే ఒక జిల్లాలో వెయ్యి మందిని పరీక్షించినప్పుడు ఇలాంటి తదుపరి పరీక్షల వల్ల అయ్యే ఖర్చు ఎంత అన్నదానిపై స్పష్టమైన సమాచారం ఇంకా అందుబాటులో లేదు. ఆరోగ్య పరీక్షలు బుక్ చేయండిభారత్‌లో ఏఐ ఆధారిత స్క్రీనింగ్ అవసరాన్ని నిర్ణయించే ముందు దేశంలో ఇప్పటికే ఉన్న స్క్రీనింగ్ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా అందరికీ మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించే కార్యక్రమం ప్రస్తుతం లేదు. జాతీయ విధానం ప్రకారం ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆరోగ్య కార్యకర్త ద్వారా రొమ్ములను శారీరకంగా పరీక్షించే విధానం ఉన్నప్పటికీ, ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఒక శాతం కంటే తక్కువ మంది మహిళలు మాత్రమే జీవితంలో ఎప్పుడైనా ఈ పరీక్ష చేయించుకున్నట్లు వెల్లడైంది. అంటే రొమ్ము క్యాన్సర్‌తో మరణించే అనేక మంది మహిళలు స్క్రీనింగ్ వ్యవస్థలోకి ప్రవేశించకపోవడమే ప్రధాన సమస్యగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం మామోగ్రఫీని చదివే ఏఐ సాధనాన్ని ప్రవేశపెట్టడం ఎంతవరకు ప్రయోజనకరమన్న ప్రశ్న తలెత్తుతోంది. అలాగే మామోగ్రఫీ పరీక్షల నిర్వహణకు అయ్యే ఖర్చును కూడా ఎవరు భరిస్తారన్నది మరో ప్రశ్నగా మారుతోంది. ప్రస్తుతం ఏఐ ఆధారిత వైద్య సాధనాలను సాధారణంగా వైద్యుడికి సహాయక సాధనాలుగా పరిగణిస్తున్నారు కానీ వైద్యుడి స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసే సాధనాలుగా కాదు. దీంతో ఏఐ ఇచ్చిన ఫలితాన్ని చివరికి వైద్యుడే పరిశీలించి నివేదికపై సంతకం చేయాల్సి ఉంటుంది. ఇక్కడ ఒక సమస్య ఏర్పడుతోంది. ప్రతి ఏఐ ఫలితాన్ని వైద్యుడు మళ్లీ తనిఖీ చేయాల్సి వస్తే, ఏఐ వల్ల ఆదా కావాల్సిన సమయం పూర్తిగా ఆదా కాకుండా పోతుంది. మరోవైపు ఫలితాన్ని పరిశీలించకుండా వైద్యుడు సంతకం చేస్తే, తాను ధ్రువీకరించని సమాచారానికి చట్టపరమైన బాధ్యత వహించాల్సి వస్తుంది. సీటీ, ఎంఆర్ఐ వంటి పరీక్షల సంఖ్య పెరుగుతున్న కొద్దీ వాటిని విశ్లేషించే బాధ్యత కూడా రేడియాలజిస్టులపై పెరుగుతోంది. ఈ పరీక్షల్లో రోగికి సంబంధించిన అసలు సమస్య కాకుండా అనుకోకుండా కనిపించే చిన్న చిన్న అసాధారణతలు కూడా బయటపడుతుంటాయి. అవి ప్రమాదకరం కావని నిర్ధారించేందుకు కూడా వైద్యులు అదనపు పరీక్షలు చేయాల్సి వస్తుంది. అయితే ఇలాంటి పెరుగుతున్న పనిభారంపై ఏఐ సాధనాలు శిక్షణ పొందిన రేడియాలజిస్టులపై కలిగించే ప్రభావానికి సంబంధించిన భారతీయ అధ్యయనాలు పరిమితంగా ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అనేక ఏఐ ఉత్పత్తులు ఛాతీ ఎక్స్‌రేల చుట్టూనే ఎక్కువగా కనిపించడానికి వాణిజ్య కారణాలు కూడా ఉన్నాయి.

# ఎలాంటి సమస్యలు వస్తాయంటే..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
పార్లర్‌లో ఫేషియల్ చేయించుకున్న తర్వాత చర్మం మెరిసిపోతుందని చాలామంది ఆశిస్తారు. అయితే కొందరికి ఫేషియల్ చేయించుకున్న ఒకటి రెండు రోజులకే ముఖంపై చిన్న ఎర్రని పొక్కులు, తెల్లని మొటిమలు, దురద లేదా మంట వంటి సమస్యలు కనిపిస్తుంటాయి. దీనిని చాలాసార్లు చర్మం శుభ్రపడే ప్రక్రియలో భాగంగా జరిగే పర్జింగ్ గా భావిస్తారు. కానీ ప్రతి సందర్భంలోనూ అది పర్జింగ్ కాదని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై అధికంగా రుద్దడం, తీవ్రమైన రసాయనాలను ఉపయోగించడం, ఆవిరి పట్టించడం వంటి చర్యల వల్ల చర్మ రక్షణ పొర దెబ్బతిని వాపు, అలర్జీ లేదా మొటిమలు వంటి సమస్యలు ఏర్పడతాయి. ఫేషియల్ తర్వాత చర్మం అకస్మాత్తుగా స్పందించడానికి ప్రధాన కారణం చర్మ రక్షణ పొరపై అధిక ఒత్తిడి పడడమేనని నిపుణులు చెబుతున్నారు. ఆవిరి, గట్టిగా మసాజ్ చేయడం, బలమైన రసాయన పదార్థాలను ఉపయోగించడం వంటి చర్యలు కలిసి చర్మం పై పొరలోని సూక్ష్మ రక్షణ పొరను దెబ్బతీస్తాయి. దీంతో చర్మానికి చికాకు కలిగించే పదార్థాలు లోపలికి సులభంగా ప్రవేశించి వాపు, అలర్జీ, ఎర్రని పొక్కులు, మొటిమలు వంటి సమస్యలకు దారితీస్తుంది. నిజమైన చర్మ పర్జింగ్ అనేది కణాల పునరుత్పత్తి వేగాన్ని పెంచే కొన్ని క్రియాశీల పదార్థాల వల్ల మాత్రమే సంభవిస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.ానిఅఅ ఝుతీవ ఫేషియల్ క్రీములు, పీల్స్‌లో ఉండే కొన్ని రసాయన పదార్థాలు చర్మానికి మరింత హాని కలిగించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా సింథటిక్ సువాసనలు, గాఢమైన ఎసెన్షియల్ ఆయిల్స్, బలమైన సంరక్షణ రసాయనాలు, అధిక సాంద్రత కలిగిన ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు, చర్మ రంధ్రాలను మూసివేసే అవకాశం ఉన్న నూనెలు, సింథటిక్ మైనాలు వంటి పదార్థాల విషయంలో జాగ్రత్త అవసరం. ఫేషియల్ సమయంలో ఉపయోగించే సింథటిక్ సువాసనలు, నిమ్మ, లావెండర్, యూకలిప్టస్ వంటి గాఢమైన ఎసెన్షియల్ ఆయిల్స్ చర్మానికి చికాకు కలిగిస్తాయి. ఆవిరి పట్టిన తర్వాత చర్మ రంధ్రాలు సున్నితంగా మారిన సమయంలో వీటిని మసాజ్ చేయడం వల్ల అలర్జీ వచ్చే అవకాశం పెరుగుతుంది. ఫలితంగా స్థానికంగా వాపు, దురదతో కూడిన పొక్కులు, అలర్జీ కారణంగా వచ్చే చర్మ వాపు వంటి సమస్యలు కనిపిస్తాయి. ఫేషియల్ ఉత్పత్తులను ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు వాటిలో బలమైన సంరక్షణ రసాయనాలను ఉపయోగిస్తుంటారు. సున్నితంగా మారిన ముఖ చర్మంపై మసాజ్ సమయంలో వీటిని గట్టిగా రుద్దడం వల్ల చర్మంపై ఉండే సహజ సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతిని చికాకు, ఎర్రని వాపు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది. కొన్ని బలమైన సంరక్షణ రసాయనాలు నేరుగా చర్మాన్ని చికాకుపరచి పై పొరలో వాపును కలిగిస్తాయని వైద్య ఆధారాలు సూచిస్తున్నాయి. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. గ్లైకోలిక్, లాక్టిక్ యాసిడ్లు వంటి ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లను సరైన విధంగా ఉపయోగిస్తే చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయ పడతాయి. అయితే అధిక సాంద్ర తలో ఉండే, తగిన విధంగా సమతుల్యం చేయని యాసిడ్ పీల్స్‌ను పార్లర్ చికిత్సల్లో వేగంగా ఉపయోగించడం వల్ల చర్మ రక్షణ పొర తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. చర్మం పీహెచ్ స్థాయిలో అకస్మాత్తుగా మార్పు రావడం వల్ల మంట, చర్మ రక్షణ వ్యవస్థ బలహీనపడడం, ఆ తర్వాత వాపుతో కూడిన మొటిమలు రావడం వంటి సమ స్యలు ఎదురవుతాయి. ఫేషియల్ మసాజ్ క్రీములు, జెల్‌లలో మసాజ్ సులభంగా సాగేందుకు కొన్ని మందమైన నూనెలు, మైనాలను ఉపయోగిస్తారు. మినరల్ ఆయిల్, ఐసోప్రొపైల్ మిరిస్టేట్, కొబ్బరి నుంచి లభించే కొన్ని పదార్థాలు ఇందులో ఉంటాయి. ఇవి చర్మంపై అధికంగా పేరుకుపోతే వేడి, చెమట, చనిపోయిన చర్మ కణాలను రంధ్రాల్లో చిక్కుకునేలా చేసి చిన్న చిన్న తెల్లని మొటిమలు ఏర్పడేలా చేస్తాయి. ఈ రకమైన మొటిమలు ఫేషి యల్ తర్వాత 24 నుంచి 48 గంటల్లో కనిపించే అవకాశం ఉంటుంది. ఫేషియల్ తర్వాత చర్మంపై ఎర్రదనం, మంట, దురద లేదా అకస్మాత్తుగా మొటిమలు కనిపిస్తే వెంటనే చర్మంపై ఉపయోగించే అన్ని క్రియాశీల పదార్థాలను కొంతకాలం నిలిపివేయడం మంచిది. విటమిన్ సి, రెటినాల్, సాలిసిలిక్ యాసిడ్, ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ వంటి ఉత్పత్తులను చర్మం పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు ఉపయోగించకుండా ఉండాలి. ఈ సమయంలో చర్మాన్ని మరింత చికాకుపరిచే ఉత్పత్తులను వాడడం సమస్యను పెంచుతుంది.



**జాగ్రత్తలు తప్పనిసరి..**
ముఖాన్ని రోజుకు ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే సున్నితమైన, సువాసన లేని, సబ్బు లేని క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవాలి. చర్మంపై గట్టిగా రుద్దడం, స్క్రబ్ చేయడం లేదా మరోసారి ఫేషియల్ చేయించడం వంటి వాటికి దూరంగా ఉండాలి. చర్మ రక్షణ పొరను తిరిగి బలపరిచేందుకు సెరమైడ్లు, హైల్యూరోనిక్ యాసిడ్ లేదా సికా వంటి పదార్థాలు కలిగిన తేలికపాటి మాయిశ్చరైజర్‌ను ఉపయోగించవచ్చు. ఫేషియల్ తర్వాత చర్మం సున్నితంగా మారుతుంది కాబట్టి సూర్యకిరణాల వల్ల మరింత నష్టం, నల్లని మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతిరోజూ విస్తృత స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్ ఉపయోగించడం ముఖ్యం. చర్మం ఇప్పటికే మంటగా ఉన్న సమయంలో సూర్యరశ్మి ప్రభావం సమస్యను మరింత పెంచకుండా రక్షణ తీసుకోవాలి. ఫేషియల్ చేయించుకునే ముందు ఉపయోగించబోయే ఉత్పత్తులను చిన్న చర్మ భాగంలో పరీక్షించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు లేదా గతంలో కాస్మెటిక్ ఉత్పత్తు లకు ప్రతికూల స్పందన వచ్చినవారు ముం దుగానే చర్మ వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది. తాత్కాలికంగా కనిపించే మెరుపు కోసం చర్మ రక్షణ పొరను దెబ్బతీసే చికిత్సలను ఎంచుకోవడం కంటే, సురక్షితమైన ఉత్పత్తులు, సరైన చర్మ సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం ముఖ్యం.



## రోజూ మనకు ఎంత మొత్తంలో ఫైబర్ అవసరం..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
రోజువారీ ఆహారంలో తగినంత పీచుపదార్థం తీసుకో వడం జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహం, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిం చడంలోనూ పీచుపదార్థం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే రోజువారీ ఆహారంలో అవసరమైన స్థాయిలో పీచుపదార్థాన్ని చేర్చుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. రోజువారీ ఆహారంలో తగినంత పీచుపదార్థం తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకాన్ని తగ్గిం చడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహం, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడంలోనూ పీచుపదార్థం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే రోజువారీ ఆహారంలో అవసరమైన స్థాయిలో పీచుపదార్థాన్ని చేర్చుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. రోజువారీ జీవితంలో పనులు, ఇతర బాధ్యతల కారణంగా శరీరానికి అవసరమైన పోషకాలను పూర్తిస్థాయిలో తీసుకోవడం చాలాసార్లు సాధ్యం కాదు. ప్రొటీన్లు తీసుకో వడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి ఆరో గ్యకరమైన అలవాట్లతోపాటు ఆహారంలో తగినంత పీచుపదార్థం ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమే. రోజుకు సుమారు 35 గ్రాముల పీచుపదార్థాన్ని తీసుకో వడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరచి, బరువు తగ్గే ప్రయత్నాలకు కూడా సహాయపడుతుంది.పోషకాహార సలహాలు పొందండి. మన ఇళ్లలో సాధారణంగా లభించే పలు ఆహార పదార్థాల ద్వారా పీచుపదార్థాన్ని సులభంగా తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక యాపిల్‌లో సుమారు నాలుగు గ్రాముల పీచుపదార్థం ఉంటుంది. అర కప్పు ఉడికించిన బఠానీలలో సుమారు ఐదు గ్రాముల పీచుపదార్థం లభిస్తుంది. ప్రధాన భోజనంలో రాజ్మా వంటి పప్పుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా పీచుపదార్థం తీసుకునే పరిమాణం పెరుగుతుంది. అలాగే బఠానీలు వంటి పీచుపదార్థం అధికంగా ఉండే ఆకుకూ రలు, కూరగాయలను భోజనంలో భాగం చేసుకో వడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. రోజువారీ పీచుప దార్థం లక్ష్యాన్ని చేరుకోవడానికి అల్పాహారం లేదా మధ్యా హ్నపు తినుబండారాల విషయంలోనూ చిన్న మార్పులు చేయవచ్చు. సాధారణంగా తీసుకునే శుద్ధి చేసిన లేదా ప్యాకెట్‌లో లభించే తినుబండారాలకు బదులుగా యాపిల్, జామ వంటి పండ్లను ఎంచుకోవాలి. ఇవి పీచుపదార్థాన్ని అందించడంతో పాటు తీపి పదార్థాలపై కలిగే కోరికను కూడా కొంతవరకు తగ్గించడంలో సహాయపడతాయి. రుచికరమైన భోజనం ప్లాన్ చేయిఅవిసె గింజలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మరో సులభమైన మార్గం. ప్రతిరోజూ పెరుగు లేదా ఇతర ఆహార పదార్థాల్లో రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను కలుపుకోవడం ద్వారా ఆహారానికి అదనపు పోషక విలువను అందించవచ్చు. పీచుపదార్థం అధికంగా ఉండే ఆహారం మలబద్ధ కాన్ని తగ్గించడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడడం ద్వారా మధుమేహం ముప్పును తగ్గించవచ్చు. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పు తగ్గించడంలో కూడా అధిక పీచుపదార్థం ఉన్న ఆహారం ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అలాగే రక్తంలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ పీచుపదార్థం సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు, బఠానీలు, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, బార్లీ, బల్గర్, బ్రౌన్ రైస్ వంటి సంపూర్ణ ధాన్యాల్లో పీచుపదార్థం సమృ ద్ధిగా ఉంటుంది. దీనికి భిన్నంగా శుద్ధి చేసిన లేదా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల్లో సాధారణంగా పీచుపదార్థం తక్కువగా ఉంటుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో సహజంగా లభించే పీచుపదార్థం అధికంగా ఉన్న పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.